

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,25 జులై 2025

8 పేజీలు


## పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో..

# రాజ్యసభ సభ్యులు సాన సతీష్ ప్రశ్నోత్తరం

**ఉభయగోదావరి జిల్లాల సూర్య బ్యూరో:**

మధ్యవర్తులకు చెల్లించవలసిన ఫీజు ఆ సంస్థల నియామకాలకు అనుగుణంగా ఉంటాయని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో గురువారం రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు ప్రశ్నోత్తర సమయంలో కేంద్ర న్యాయశాఖకు సంబంధించి కేంద్రాన్ని పలు ప్రశ్నలతో సంధించారు. వీటిపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సమాధానం ఇచ్చారు. ఆర్బిట్రేషన్,రాజీ చట్టం,1996నాల్గవషెడ్యూల్ కిందఆర్బిట్రేటర్ల కు చెల్లించాల్సిన మోడల్ రుసుమును సూచిస్తుందని స్పష్టం చేశారు. మధ్యవర్తులకు చెల్లించాల్సిన రుసుములు సాధారణంగా ఆసంస్థ నియమాల ప్రకారం నిర్ణయించుకోవడం జరుగుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. అలాగే గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రాల వారీగా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన మొత్తం మధ్యవర్తిత్వ చర్యలపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు ప్రశ్నించారు. అంతేకాకుండా దేశంలో మధ్యవర్తిత్వానికి అయ్యే అధిక వ్యయాన్ని ప్రభుత్వం అధ్యయనం చేసిందా మరియు అలా అయితే, దానిని నియంత్రించడానికి తీసుకున్న చర్యలు తెలపాలని,లిటిగేషన్ ఖర్చులను తగ్గించడానికి జిల్లా స్థాయి మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయా? అని కేంద్రంను ఎంపీ సానా సతీష్ బాబుగారు అడిగారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ గారి ప్రశ్నలకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘూవాల్ సమాధానం ఇచ్చారు. స్వయంప్రతిపత్తి మధ్యవర్తిత్వం



ద్వారా వివాదాల పరిష్కారానికి కేంద్రంగా ఉంటుంది. పార్టీలు అంగీకరించిన విధానం ప్రకారం మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ మధ్యవర్తిత్వాన్ని నిర్వహించాల్సి ఉంటుందని వెల్లడించారు. దీనిని మధ్య వర్తిత్వం ఆధ్వర్యంలో నిర్వహించవచ్చని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆర్బిట్రేషన్‌కు సంబంధించిన రికార్డులను నిర్వహించదని, అలాంటి అధ్యయనం చేయలేదని స్పష్టం చేశారు. సంస్థ లేదా తాత్కాలిక పద్ధతిలో మధ్య వర్తిత్వంకు ఏదైనా ఒక సంస్థ ఆధ్వర్యంలో

- తరువాయి 2లో..

## అందరికీ న్యాయం, అన్ని వర్గాలకూ

# సమన్యాయం..

- సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్సీ పేరాబత్తుల
- 75 వేల ఇండ్లకు చేరిన డోర్ టు డోర్ క్యాంపెయిన్...
  కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



**కాకినాడ రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో నూతన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శకతను ఆధారంగా చేసుకుని, ప్రతి ఒక్కరినీ పరిగణనలోకి తీసుకుంటూ సమన్యాయ పాలనలో కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకు వెళుతుందని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు పేర్కొన్నారు. కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు కార్పొరేషన్ పరిధిలో 1వ డివిజన్‌లో, కరప మండలంలో

- తరువాయి 2లో..



## ప్రజల వద్దకే ప్రభుత్వం -

# ప్రతి ఇంటికి సంక్షేమం

**- లక్ష్మీపురం పంచాయతీలో**

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**

**ఎటపాక,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన ఎస్టీ సెల్ నాయకులు కానీతి మధు అన్నారు. అల్లూరి సీతారామరాజు ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ బురుగువాయి తండ గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కణితి మధు మాట్లాడుతూ ఏడాదిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వానికి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభిస్తోంది అని, సూపర్ సిక్స్ పథకాలు పట్ల ప్రభుత్వంపై రోజురోజుకీ ప్రజలలో ఆదరణ పెరుగుతుందని, అంచనాలకు మించి ప్రభుత్వ పాలన సుపరిపాలన దిశగా దూసుకు వెళ్తుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటంలో కూటమి ప్రభుత్వం

- తరువాయి 2లో..

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం

**- ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నాం**


**- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని వైసీపీ హయాంలో కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూటమి ఏడాది పాలనలోనే చక్కదిద్ది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం ఉచ్చిలి గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛను మొత్తాన్ని 1000 పెంచాలంటే జగన్ కు ఐదేళ్లు పట్టిందని, కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి రోజే పింఛను మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచిందని ఆయన అన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్‌లతో పాటు తల్లికి వందనం, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు వంటి ప్రతి హామీని అమలు చేస్తున్నామని, ప్రతి గ్రామం సంక్షేమం వైపు నడుస్తుందని అన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు

- తరువాయి 2లో..



## శాఖాంబరిగా

# అన్నపూర్ణా దేవి దర్శనం

**కాకినాడ,జూలై 24మేజర్‌న్యూస్ :** ఆషాడ మాసం చివరి రోజు అమావాస్య కావడంతో కాకినాడ రామారావు పేటలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ దేవికి కాయగూరలు పండ్లతో శాఖాంబరి అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివాస్, ప్రధాన అర్చకులు సూరిబాబు, రాంబాబు, కామేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తుల సహాయ సహకారాలతో అమ్మవారిని శాఖాంబరిగా అలంకరించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావుతో పాటు ఆయన వెంట నగర టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు తదితరులు ఉన్నారు.

# అక్రమణలు తొలగింపులో నిర్లక్ష్యం వీడాలి



రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో ఆక్రమణ నిర్మాణాలు తొలగింపులో అధికారులు నిర్లక్ష్యం వీడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ గురువారం డిమాండ్ చేసింది. దేవీపట్నం మండలంలో అక్రమ కట్టడాలు ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలు తొలగింపు విషయంలో సబ్ కలెక్టర్ నిర్లక్ష్యం వీడాలన్నారు. గురువారం ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం దేవీపట్నం మండలం ఇందుకూరుపేటతో పాటు పలు ప్రధాన సెంటర్లను సందర్శించి అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియపై ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందుకూరుపేటలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ అధికారులు న్యాయస్థానం ఉత్తర్వులు ప్రకారం నడుచుకోవడం లేదని, వారి ఇష్టం వచ్చినట్లు ఆక్రమణలు గుర్తింపు, తొలగింపుపై నడుచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. నోటీసులు ఇచ్చి నెలలు గడుస్తున్నా దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో అక్రమణలు తొలగింపు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అధికారులను ప్రశ్నించారు. అధికారులకు ఈమధ్య చట్టాల గురించి తెలియజేస్తే పౌరుషాలు వస్తున్నాయని చట్టాలు తెలియకుండా ఐఏఎస్ చదివేమా అన్నట్టు ఫీల్ అవుతున్నారని మరి అటువంటి ఐఏఎస్‌లు ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కి అసలు అక్రమ కట్టడాలు కూల్చే ఆలోచన ఉందా లేదా అని ఆయన ప్రశ్నించారు. మారేడుమిల్లి, రంపచోడవరంలో అక్రమ కట్టడాలు కూల్చడంలో చిత్తశుద్ధి చూపించిన అధికారులు అదే చిత్తశుద్ధి మిగిలిన ఏజెన్సీ ప్రాంతాల్లో చూపించడంలో ఎందుకు విఫలమవుతున్నారని ఆయన ప్రశ్నించారు. 1/70 చట్టం ప్రకారం చట్టానికి విరుద్ధంగా ఉన్న అన్ని నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఇందుకూరిపేటలోని తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని అక్రమ కట్టడానికి సంబంధించిన నోటీసులు వాటి తాలూకు వివరాలు ఇవ్వాలని దరఖాస్తు తాసిల్దార్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రోడ్డు పక్కన ఉన్న అక్రమాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందని ఆక్రమణదారులతో సమావేశం ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా తొలగించాలని చెప్పడం జరిగిందని, వారి తొలగించుకుంటే ఉన్నత అధికారులు ఆదేశాలు రాగానే అధికారికంగా తామే తొలగిస్తామని తెలియజేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కంగాల అబ్బాయి దొర, ముళ్ళ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ శిక్షణ సద్వినియోగం చేసుకోండి

– ఎంపీపీ గొల్లపల్లి




**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. గురువారం ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ఆర్థిక పరిపుష్ట కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని దీనిలో భాగంగా రైతులు ప్రకృతి వ్యవసాయం అలవర్చుకుంటే, ఖర్చు తక్కువ కావడమే కాకుండా లాభదాయకమైన ఫల సాయని పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారి అమృత మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సహజమైన పద్ధతులను ఉపయోగించి తమ భూములను సారవంతం చేసుకోవచ్చు అన్నారు. అలాగే రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించవచ్చు అన్నారు. అధికారులు ఇచ్చే శిక్షణలో రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని అనుసూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయనిక ఎరువుల రహిత ఆరోగ్యవంతమైన పలసాయాన్ని అందించవచ్చు అన్నారు. ఉద్యానవన శాఖ మండల అధికారి దివ్య శ్రీ వ్యవసాయ శాఖ అధికారులు దాడిశెట్టి దివ్యచక్ర, ఎమ్మెల్సీ వర్మ, చినబాబు, మజ్జి నాగేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



– ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మానవ జీవన మనుగడ సుఖమయం కావాలంటే ప్రతీ ఒక్కరూ 3 మొక్కలు నాటాలని విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. పిఠాపురం జిల్లా కోర్టు ఆవరణలో గురువారం ఉదయం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో " నా మొక్క నా శ్వాస " కార్యక్రమంలో భాగంగా జడ్జిలతో కలిసి మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ 3 మొక్కలు నాటి మేక్ పిఠాపురం గ్రీన్ అనే మహోన్నత కార్యక్రమం విజయవంతం చేయాలని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. 12వ అదనపు జిల్లా జడ్జి కే. శ్రీహరి మాట్లాడుతూ... మొక్కలు నాటుట ద్వారా పర్యావరణమును పరిరక్షించు కోగలమనీ, ఈ మహత్తర కార్యక్రమానికి ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ భాగం పంచుకొనుట ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. బాబు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి విజయ రామేశ్వరీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రాజారావు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.ఎల్. దొర, మన ఊరు మన భాధ్యత సంస్థ అధ్యక్షుడు శ్రీ కొండేపూడి శంకరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అల్లవరపు నగేష్, పలువురు న్యాయవాదులు మరియు పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, సెంట్రల్ కమిటీ సభ్యులు ఎ.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో..
## రాజ్యసభ సభ్యులు సాన సతీష్ ప్రశ్నోత్తరం

మొదటిపేజీ తరువాయి

నిర్వహించబడితే, మధ్యవర్తులకు చెల్లించాల్సిన రుసుములు సాధారణంగా ఆసంస్థ నియమాల ప్రకారం ఉంటాయని తెలిపారు. తాత్కాలిక మధ్యవర్తిత్వాల విషయంలో, కేసు ఆధారంగా ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ ద్వారా ప్రక్రియ నిర్ణయించబడిన సందర్భంలో,ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ VS ఆఫ్కాన్స్ గుణనుసా JV(AIR 2022 SC4413) కేసులో గౌరవనీ యులైన భారత సుప్రీంకోర్టు,మధ్యవర్తుల రుసుములను నిర్ణయించడానికి మార్గదర్శ కాలను నిర్దేశించిందని తెలిపారు. ఆర్బిట్రేషన్ మరియు రాజీ చట్టం, 1996 నాల్గవ షెడ్యూల్ కింద ఆర్బిట్రేటర్లకు చెల్లించాల్సిన మోడల్ రుసుమును సూచిస్తుందన్నారు. ప్రస్తుతానికి, జిల్లా స్థాయి మధ్య వర్తిత్వ కేంద్రాలను స్థాపించడానికి ప్రభుత్వం పరిశీలనలో ఎటువంటి ప్రతిపాదనలు లేవని కేంద్ర మంత్రి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారి ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

## అందరికీ న్యాయం, అన్ని వర్గాలకూ సమన్యాయం..

మొదటిపేజీ తరువాయి

సుపరిపాలనలో తొలి అడుగు" డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పాల్గొని ఇంటింట ప్రచారం చేపట్టారు. ఏడాది కూటమి పాలనపై ప్రజల స్పందన తెలుసుకొని సమస్యలను నమోదు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పేరాబత్తుల, పిల్లి దంపతు లు మాట్లాడుతూ.. నియోజవర్గంలో ఇప్పటికే తాము , కార్యకర్తలు 75 వేల ఇండ్లకు పైగావెళ్ళి డోర్‌టుడోర్ క్యాంపెయిన్ పూర్తిచేయడం జరిగింద న్నారు. ప్రజలందరూ కూటమిపాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నా రు. గతప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో హామీలను నిలబెట్టుకోవడంతో తాము ఇంటింటికి వెళ్ళినప్పుడు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నార న్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే వృద్ధులకు పింఛన్‌ను రూ.4వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం పథకం ద్వారా 3సిలిండర్ల పంపిణీ, మెగా డీఎస్సీ వంటి కీలక హామీలను అమలు చేసిందని వివరించారు. ఆగస్టు 15 నుండి ఉచితబస్సు ప్రయాణం ప్రారంభం కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా పాలన సాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, క్లష్టర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజల వద్దకే ప్రభుత్వం - ప్రతి ఇంటికి సంక్షేమం

మొదటిపేజీ తరువాయి

చిత్తశుద్ధితో ఉందని కణితి మధు అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించడం చాలా గొప్ప కార్యక్రమం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు అడుగులు వేస్తున్నాయి. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంట్లో ఏడాది పాలనపై సంతృప్తి వ్యక్తం అవుతుంది అని అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గ్రామ గ్రామాన ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఏడాదిపాలన గురించి తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఉండేటి రమేష్, బాదావత్ స్వామి, గుగులోత్ శీను, మహిళా నాయకురాలు బోడ సీత, జాటోత్ సూర్యం, బోడ లింగయ్య, జాటోత్ కోటేష్, జాటోత్ శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

తోటకూర సుబ్బరాజు, ముదునూరి వెంకటరాజు, కరటూరి నరసింహారావు, కూసంపూడి రామకృష్ణంరాజు, ముత్యాల బాబ్జి, జజ్జవరపు హరిబాబు, మద్దూరి సుబ్బారావు, దొడ్డపనేని త్రినాధరావు, వెచ్చ అనిల్, దండు సీతారామరాజు, తోట రజిని, పాలంగి రవిచంద్ర, కూటమి నాయకులు ఉన్నారు.

# కాకినాడ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను కూడా లెక్కచేయని ప్రైవేట్ విద్యా సంస్థలు

- విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి, వారి అవినీతికి అర్థం పడుతుంది
- మండిపడ్డ ఆర్‌సిపియు
- డీఈవో కార్యాలయం వద్ద ధర్నా




**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిరుపేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్‌టిఈ చటం 2009 ద్వారా లాటరీ పద్ధతిలో 25% ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తుంది, ఈ నేపథ్యంలో రెండు, మూడు సంవత్సరాల క్రితం అర్హత పొంది విద్యను అభ్యసిస్తున్నటువంటి నిరుపేద విద్యార్థులను ఈ సంవత్సరం నుండి కొనసాగించలేమని కాకినాడ సుభాని కేతన్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను స్కూళ్ళకి అనుమతించడం లేదు. మరోపక్క ఈ సంవత్సరం అర్హత పొందిన విద్యార్థులను వివిధ కారణాలు చూపి అడ్మిషన్స్ ఇవ్వకుండా సుభాని కేతన్ మరియు విద్యాంజలి స్కూల్ యాజమాన్యాలు తేల్చి చెప్తున్నారు. ఇది చట్ట వ్యతిరేక చర్య అని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) మండిపడింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయుల పిల్లలకు 50% రాయితీ ఇవ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు అందుకు అనుమతించడం లేదని, ఈ చట్ట వ్యతిరేక చర్యను అడ్డుకోవాల్సిన కాకినాడ జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రైవేట్ విద్యా సంస్థలు సంపాదనే ధ్యేయంగా నడుస్తున్నాయని, లక్షల రూపాయలు ఫీజులు రూపంలో విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నాయని, కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు నియంత్రించలేని స్థితికి ప్రైవేటు విద్యాసంస్థ యాజమాన్యాల వ్యవహారం చేరుకుందని పేర్కొంది. తక్షణమే సుభానికేతన్ మరియు విద్యాంజలి స్కూళ్లల్లోకి తిరిగి విద్యార్థులను చేర్చుకోవాలి. విద్యాశాఖ అధికారులు అందుకు కృషి చేయాలి, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని తల్లిదండ్రులకు న్యాయం జరిగేటట్టు చూడాలని డిమాండ్ చేసింది. ఈమేరకు కాకినాడ డీఈవో కార్యాలయం వద్ద పేరెంట్స్ అసోసియేషన్ మరియు ఆర్‌సిపిఐ ఆధ్వర్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నా నిర్వహించి విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. పోలీసుల సమక్షంలో డీఈవో అధికారి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, 25వ తేదీన విద్యార్థులను తీసుకుని స్కూలుకు వెళ్ళమని తల్లిదండ్రులకి డీఈవో తెలిపారు. యాజమాన్యాలు ఎవరైనా వేధిస్తే ఆయనకు ఫిర్యాదు చేయమని తెలిపారు. అనంతరం ధర్నా కార్యక్రమం ముగించారు. ధర్నాలో, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆర్‌సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి శివకోటి రాజు కమిటీ సభ్యురాలు వడ్లమూరి మంగా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ టోర్నమెంట్‌కు ఏపీఆర్ఎస్ఎ రూ.1లక్ష 10,116 విరాళం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడలో వచ్చే నెలలో జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, జాతీయ జూనియర్ మహిళల హాకీ టోర్నమెంట్ నిర్వాహణకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసు అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ కాకినాడ జిల్లా రూ.1 లక్ష 10,116 విరాళం అందజేసింది.

ఈ మేరకు గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో ఏపీఆర్ఎస్ఎ కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ పి.శ్రీనాథ్ రావు, సెక్రెటరీ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఏవో ఎస్.రమ్మోహన్ తదితరులు జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఆర్ఎస్ఎ, ఏపీజేఏసీ సభ్యులను జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.




# ఘనంగా శ్రీ సత్యాధీశ ఆరాధన

కాకినాడ, మేజర్ న్యూస్ : ఉత్తరాది మఠ పూర్వ యతివరేణ్యులు శ్రీ సత్యధీశ స్వామీజీ ఆరాధన మఠాధికారి సుధా పండితులు విజయ సింహాచార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. తొలుత నరసింహ స్వామికి సత్యధీశ మరియు సత్యజ్ఞానతీర్థుల మూల బృందావనాలకు పంచామృతాభిషేకము, విశేష పుష్పాలంకరణ జరిగింది. అనంతరం మల్లిక సత్రంలో అలంకార బ్రాహ్మణ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ సింహాచార్ మాట్లాడుతూ ఉత్తరాదిమఠ పీఠాధిపతులు శ్రీ సత్యాత్మతీర్థ స్వామీజీ అజ్ఞానుసారం ఆరాధన మహోత్సవము భక్తి శృద్ధలతో భక్తుల సహాయ సహకారాలతో కన్నులపండుగ్గా జరిగిందన్నారు. గురువుల ఆరాధన నిర్వహించుకోవడం ఎంతో పవిత్రమైనదిగా ప్రస్తావిస్తూ గురువారం నాడు ఈ కార్యక్రమం జరగడం మరింత శోభాయమానంగా జరిగింది. మఠ భక్తులకు ఫోన్ చేసి రథ నిర్మాణం జరుగుతోందని అదే విధంగా కవచాలను రూపొందిస్తున్నామని తమ



విరాళాలను అందించవలసిందిగా విన్నపాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని విజయసింహాచార్ అన్నారు. ప్రస్తుతం నూతన భవన నిర్మాణం జరుగుతున్న దృష్ట్యా ఇటువంటి ఫోనులను నమ్మవద్దని ఆయన కోరారు. ఏ విధమైన ప్రకటన చేసిన అధికారికంగా మఠపరంగా కరపత్రాలను విడుదల చేయడం జరుగుతుందని విజయ సింహాచార్ చెప్పారు. ఇటువంటి ఫేక్ కాల్స్ నమ్మి మోసపోవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

గురువుల పట్ల ఉన్న భక్తి భావంతో విరాళాలు ఇచ్చేందుకు భక్తులను ఫోను ద్వారా అడుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎవరు దీనిని నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు శ్రీ సత్యాధీశ మూల బృందావనాన్ని వారి వంశీకులు మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులందరికి విజయసింహాచార్ ఫల మంత్రాక్షితలకు అందచేసారు.

# ఘనంగా దిశామాస్య పూజలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆషాడమాసంలో చివరి రోజు అయిన అమావా స్యనాడు నిర్వహించుకునే అతి పవిత్రమైన పూజగా భావించే దీపస్తంభ గౌరీ వ్రతం అనే దిశామాస్య పూజలు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. కాకినాడ జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిరంలో ఈ పూజలను యాతగిరి శ్రీరామామణి మరియు పాలూర్ దీక్షితులు భక్తిశ్రద్ధలతో పూజలను చేశారు. వీరి చేత మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ పూజలు చేయించారు. ఈ సందర్భంగా మద్వేష్ మాట్లాడుతూ కన్నెపిల్లలు నిర్వహించుకునే అతి పవిత్రమైన వ్రతముగా వివరించారు. ఈరోజు ఈ పూజలను చేసి కథను భక్తిగా ఎవరు శ్రవణం చేస్తారో వారికి జీవితం సుఖ సంతోషాలతో ఉంటుందని గౌరీ దేవి ద్వారా వివరించబడిందని చెప్పారు. విద్యను ఆర్థించడంలో అమ్మవారి అనుగ్రహం తప్పక ఉంటుందని అందుకే ప్రతి సంవత్సరం ఆషాడ బహుళ అమావాస్యనాడు ఈ వ్రతాన్ని క్రమం తప్పకుండా బాలికలు నిర్వహిస్తూ ఉంటారని వివరించారు. కార్యక్రమంలో శ్రీమతి తుంగమణి ,శ్రీమతి మౌనిక రఘోత్తమాచార్, శ్రీమతి అమూల్య రుక్మిణి మరియు డాక్టర్ పరుశురామ్‌లు పాల్గొన్నారు.

# సూపర్ హిట్ టాక్‌తో హరిహర వీరమల్లు

- సలాది యూత్ ఆధ్వర్యంలో పవనన్నకు పాలాభిషేకం...
- ఎ.ఎమ్ రత్నంకు ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి : సలాది



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ చీఫ్, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఐదు భాషల్లో విడుదలై పాన్ ఇండియా మూవీ గా సూపర్ హిట్ టాక్ తో సక్సెస్ సాధించిన శుభ సందర్భంగా కాకినాడ రూరల్ మండలం వలసపాకల, వాకలపూడి సలాది శ్రీనివాస్‌బాబు యూత్ ఆధ్వర్యంలో జనసేన సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది సలాది శ్రీనివాస్ బాబు చేతుల మీదగా వాకలపూడి సూర్య ఐనాక్స్ థియేటర్ వద్ద, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సలాది మాట్లాడుతూ ఇప్పటివరకు మా మా పవన్ అన్న సనాతన ధర్మం కోసం చేసే ధర్మం యుద్ధంపై తీసిన ఈ చిత్రంలో పవన్ అన్న వీరమల్లు పాత్రలో జీవించారాని అన్నారు. ఒకప్రక్క రాజకీయాలలో ప్రజాసేవ చేస్తూ మరో ప్రక్క మా అభిమానుల కోసం సినిమాల్లో నటిస్తు రీల్ హీరోలోనే కాకుండా బైట కూడా రియల్ హీరో అలుపెరగని మనిషి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఇలాంటి చక్కటి చిత్రాన్ని తరికెక్కించిన నిర్మాత ఏ.ఎమ్.రత్నం తనయుడు జ్యోతి కృష్ణకి కృతజ్ఞతలు తెలుపుతూ చిత్ర నిర్మాత ఏ.ఎమ్.రత్నంకు ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సలాది నాగబాబు, యజ్జల శ్రీను, మాగిశెట్టి మణికంఠ, శివ, సలాది యూత్ పాల్గొన్నారు.

# కైలాష్ మానస సరోవర్ వెళ్లే హిందూ యాత్రికులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలి

**– గణేశ ఉత్సవ సమితి ముఖ్యమంత్రికి లేఖ**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** హాజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం మైనారిటీలకు ఇస్తున్న తరహాలోనే కైలాష్ మానస సరోవర యాత్రకు వెళుతున్న హిందూ యాత్రికులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని నగర గణేశ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 22వ తేదీన జరిగిన సమితి సమావేశంలో ఈ మేరకు చేసిన తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి 24వ తేదీన లేఖ మరియు మెయిల్ ద్వారా ద్వారా తెలియజేసింది. అవసరమైతే ఆగస్టు నెలలో సమితి ప్రతినిధులు ముఖ్యమంత్రిని ఈ విషయమై కలవగలమని ప్రకటించింది

రాష్ట్ర ప్రభుత్వం హాజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం మైనారిటీలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తోందని, ఇదే రీతిలో కైలాస్ మానస సరోవర్ యాత్రకు వెళుతున్న హిందూ యాత్రికలకు కూడా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని సమితి ముఖ్యమంత్రిగా రాసిన లేఖలో డిమాండ్ చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఇప్పటికే మానస సరోవర్ యాత్రకు వెళుతున్న హిందూ భక్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్న విషయం ఈ లేఖ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలియజేసింది.

అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని వినాయక పందిళ్లకు ఉచితంగా విద్యుత్ అందించాలని ఈ లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మరో డిమాండ్ చేసింది. గత సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలోని వినాయక పందిళ్లకు ఉచిత విద్యుత్తును అందించిందని, ఈ సంవత్సరం కూడా తెలంగాణ ప్రభుత్వం ఇదే విధానాన్ని కొనసాగించవచ్చని, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలోని పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేసింది. ఇప్పటివరకు పందిరి నిర్వాహకులు సమీప ఇళ్ల నుండి విద్యుత్తును తీసుకునేవారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు విద్యుత్ వినియోగానికి ముడి పెట్టడంతో ఇళ్ళ నుండి విద్యుత్తు ఇచ్చేందుకు ఎవరు ముందుకు రాకపోవచ్చు అని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వినాయక చవితి సందర్భంగా వినాయక పందిళ్లకు తొమ్మిది రోజులు ఉచిత విద్యుత్తును ఇవ్వాలని సమితి లేఖ ద్వారా డిమాండ్ చేసింది. గత సంవత్సరం కూడా సమితి ఈ డిమాండ్ ను చేయడం జరిగిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం సమితి డిమాండును పెడచెవిన పెట్టిందని పేర్కొంది.

కరోనాకు ముందు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ రెండు రోజులు బ్రేక్‌తో కూడిన నెల రోజులు కాలపరిమితి కలిగిన టికెట్ విక్రయించేదని, ఈ టిక్కెట్టుతో చాలామంది హిందువులు తమకు అందుబాటులో ఉన్న ఏ బస్సునైనా ఎక్కి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పుణ్యక్షేత్రాలను సందర్శించే వారని, కరోనాకాలంలో ఈ వసతిని ఆర్టీసీ తొలగించడం జరిగిందని, తక్షణం ఈ వసతిని పునరుద్ధరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి ఆదేశాలు ఇవ్వాలని నగర గణేశ ఉత్సవ సమితి ఈ లేఖ ద్వారా మరో డిమాండ్ ను కూడా చేసింది. ఈ విధానం ఆర్టీసీకి ఆదాయాన్ని భక్తులకు మంచి సదుపాయాన్ని కలిగించే మంచి పథకమని, ఈ పథకాన్ని పునరుద్ధరించటం ఎంతైనా అవసరమని సమితి లేఖలో రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ తీర్మానంపై సంతకం చేసిన వారిలో ఎనిమిరెడ్డి మాలకొండయ్య, దూసర్లపూడి రమణ రాజు, దువ్వూరి సుబ్రహ్మణ్యం, రంబాల వెంకటేశ్వరరావు, తుమ్మల పద్మజ, బొలిశెట్టి రామకృష్ణ, ముసలిగంటి సురేష్, బొక్క వెంకటరమణ, గాదె శివరామకృష్ణ తదితర 40 మంది సమితి ప్రతినిధులు ఉన్నారు.


# ఆషాఢం సందర్భంగా ఆనూరు శ్రీ కొండాలమ్మ తల్లికి సారే





**పెరవలి,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండాలమ్మఅమ్మవారికి ఆషాడం సందర్భంగా జూలై 24వ తేదీ గురువారం గ్రామ ఆడపడుచులతో పాటు గ్రామంలోని భక్తులందరూ అమ్మవారి గుడికి మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ఆషాడం సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శాకాంబరి అలంకారంగా వివిధ రకాల పండ్లు కూరగాయలతో చక్కటి అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ ఈ కార్యక్రమ నిర్వాకులు పసుపు కుంకుమ జాకెట్, గాజులు, స్వీట్లు తీర్థ ప్రసాదాలు అందించారు. భారీగా తరలివచ్చిన మహిళలతో గ్రామంలోని ప్రధాన రహదారులన్నీ కిక్కిరిసిపోయినవి.

# ఆదిత్య యూనివర్సిటీలో ‘ఫండమెంటల్స్ ఆఫ్ క్వాంటమ్ కంప్యూటింగ్’ శిక్షణా



గండేపల్లి,మేజర్‌న్యూస్ : సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మరియు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న “ఫండమెంటల్స్ ఆఫ్ క్వాంటమ్ కంప్యూటింగ్” అనే ఆధునిక అంశంపై 23.07.2025న ఆన్‌లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం విజయవంతంగా ప్రారంభమైనట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఫండమెంటల్స్ సిద్ధాంతాలు, క్యూబిట్స్, క్వాంటమ్ గేట్స్, శోర్ మరియు క్వాంటమ్ లాజికల్ ఆపరేషన్లు వంటి ప్రధాన కాన్సెప్ట్‌ను వివరిస్తూ, డ్యాయ్చ్ అల్గోరిథం మరియు గ్రోవర్ సెర్చ్ అల్గోరిథం లతో ప్రాక్టికల్ డెమోను అందించడానికి ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపొందించబడింది. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు మరియు పరిశ్రమ నిపుణులు క్వాంటమ్ కంప్యూటింగ్‌లో తాజా పరిణామాలను అర్థం చేసుకోవచ్చని మరియు ఈ కార్యక్రమం 24-7-2025 నుండి 29.07.2025 వరకు ఈ కోర్సు ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి 7:30గంటల వరకు కొనసాగుతుందని డా.ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు.ముఖ్యంగా రిసోర్స్ పర్సన్‌గా డా.ఆర్.వి.ఎస్. లలిత వ్యవహరించారు. ఈకార్యక్ర మంలో వైస్ ఛాన్సలర్ డా.ఎం.బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకడమిక్స్) డా.ఎస్.రమాశ్రీ, ప్రో వైస్-ఛాన్సలర్ (ఇంజినీరింగ్ & సైన్సెస్) డా.ఏ.రమేష్, రిజిస్ట్రార్ డా.జి.సురేష్, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కోఆర్డినేటర్ డా.ఐ.వీరాంజనేయులు మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## హైవే హోటల్ పై పోలీసులు తనిఖీలు

**– ముగ్గురు టీ స్టాల్ యాజమాన్యులకు కౌన్సిలింగ్ మరియు నోటీసులు ఇచ్చిన పోలీసులు**




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మురారి టు జగ్గంపేట, కిర్లంపూడి మండలాల 16వ నెంబర్ జాతీయ రహదారి పై ఉన్న అనుమానిత దాబా మరియు కిల్లి షాపులపై జగ్గంపేట సిఐ వై ఆర్ కె. శ్రీనివాస్ మరియు గండేపల్లి ఏఎస్ఐ. శేఖర్ తదితర సిబ్బంది. వ్యభిచార కార్యకలాపాలు పై అకస్మికతనిఖీలు నిర్వహించారు. ముగ్గురు టీ స్టాల్ యజమానులకు స్థానిక సర్కిల్ ఆఫీస్ వద్ద కౌన్సిలింగ్ నిర్వహించి తదుపరి వారికి సెక్షన్ 168 బి ఎం ఎస్ ఎస్ 2023 ప్రకారం నోటీసులు అమలు చేశారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కోర్టులో షర్ట్ ప్రవర్తన కొరకు బైండోవర్ చేసినట్లు సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. కమర్షియల్ సెక్స్ ను మానుకోకపోతే సెక్షన్ 18 యాక్ట్ 1956 ప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుందని వారిని హెచ్చరించడం జరిగిందన్నారు. ఏ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.1 కోటి 52 లక్షలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 28 రోజులు కాలానికి రూ.1 కోటి 52 లక్షల 91 వేల 193లు; బంగారం 47 గ్రాములు; వెండి 1 కేజీ 600 గ్రాములు; పలు విదేశీ కరెన్సీ నోట్లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ డి.సురేష్ బాబు, తనిఖీ అధికారి ప్రసాద్ ఉన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ అల్ట్రా టెక్ సహకారంతో ఒక రోజు అప్లికేటర్ శిక్షణ




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, అల్ట్రా టెక్ సిమెంట్ మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్ సంయుక్త భాగస్వామ్యంలో “ఒక రోజు అప్లికేటర్ శిక్షణ కార్యక్రమం” నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి. సురేష్ కుమార్ (ఏపీ టెక్నికల్ హెడ్, అల్ట్రా టెక్), హేమంత్ (మార్కెటింగ్ హెడ్ – బిల్డింగ్ ప్రొడక్ట్స్ డివిజన్), ఎన్. కృష్ణారెడ్డి (టెరిటరీ సేల్స్ హెడ్ – తూర్పు & పడమటి గోదావరి), ఎం. ఇంద్ర కిరణ్ (డైరెక్టర్ – ఐటీ & ఫైనాన్స్,నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ), డా. ఎ. రమేష్ (ప్రో వైస్ ఛాన్సలర్ – ఇంజనీరింగ్ & సైన్సెస్), డా. రామ మోహన్ రెడ్డి (శాఖ అధ్యక్షుడు – సివిల్ ఇంజనీరింగ్) హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బెంగళూరు నుంచి వచ్చిన కె.సురేశ్ (అప్లికేటర్ డెవలప్‌మెంట్ మేనేజర్) ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆయన ఆధునిక వాటర్‌ప్రూఫింగ్ సిస్టమ్స్ మరియు టైల్ ఫిక్సింగ్ టెక్నిక్స్‌పై విస్తృతంగా ఉపన్యసించారు. మధ్యాహ్నం సెషన్‌లో అల్ట్రా టెక్ ఉత్పత్తులను ఉపయోగించి ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించడం వల్ల విద్యార్థులకు ప్రాథమిక స్థాయి అనుభవాన్ని అందించారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు సూత్రాలను ప్రాక్టికల్ అనుభవంతో అనుసంధానించే అనుకూల వేదికగా నిలిచింది.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా అయ్యంకి వెంకట రమణయ్య జయంతి



కాకినాడ, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆద్వర్యంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం అయ్యంకి వెంకట రమణయ్య జయంతి ఘనంగా నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సిహెచ్. వెంకట రావు పాల్గొని అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగినది. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ ప్రముఖ గ్రంథాలయోద్యమకారుడు వెంకట రమణయ్య పత్రికా సంపాదకులు, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులని, ఈయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి చేసి, గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచారు. అయ్యంకి వెంకట రమణయ్యగారు తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు మండలంలో ఉన్న కొంకుదురు గ్రామంలో 1890 జూలై 24న జన్మించారని, ప్రజల్లో చైతన్యం నింపాలంటే సమాజానికి సంబంధించిన సమగ్ర సమాచారం వారికి తెలియాలని, ఆ సమాచారం వారికి చేరవేయాలంటే పత్రికలు, గ్రంథాలయాలే సులభమైన మార్గమని అని ఆలోచించిన గొప్ప వ్యక్తి అయ్యంకి వెంకట రమణయ్య అని, ఆ ఆలోచన రావడమే ఆలస్యం.. ఆ దిశగా ఆయన అడుగులు వేశారని, తన 19వ ఏటనే బిపిన్ చంద్రపాల్‌ని ఆదర్శంగా తీసుకోని అప్పటినుంచి ప్రజాసేవవైపు అడుగిడినారని, 1910లో బందరులో 'ఆంధ్ర సాహిత్య పత్రిక' ను స్థాపించి గురజాడ, రాయప్రోలు, శ్రీశ్రీ వంటి గొప్ప రచయిత రచనలను ప్రచురించి, ప్రజలను చైతన్యవంతం చేశారని, 1919 నవంబరు 14వ తేదీన చెన్నైలో తొలి 'అఖిలభారత పౌర గ్రంథాలయం'ను స్థాపించి, మొదటి మహాసభను నిర్వహించారని, ఆ రోజును 1968 నుండి 'జాతీయ గ్రంథాలయ వారోత్సవ దినం'గా జరుపుకొంటున్నారని, 1934-48 మధ్యకాలంలో కోస్తాంధ్ర ప్రాంతంలో అనేక గ్రంథాలయాలు ఏర్పాటు చేశారని, 1972లో 'పద్మశ్రీ పురస్కారం' అందుకున్నారని, గ్రంథాలయ పితామహ, సరస్వతీ రమారమణ, గ్రంథాలయ విశారద వంటి బిరుదులు అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్ ఛార్జ్ కె.కిషోర్, కార్యాలయ సిబ్బంది ఎం.శ్రావ్య, టి.సాయి వెంకట్రావు, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ఎస్.రాజు, ఎన్.వి.ఎస్. ఫణీంద్ర కుమార్,జి.దుర్గాప్రసాద్, ఎ.వి.ఎస్.నాగేంద్రకుమార్, వి.అరుణ మరియు పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తీపర్రు శాఖా గ్రంథాలయంలో అయ్యంకి జయంతి కార్యక్రమం



పెరవలి, మేజర్ న్యూస్ : తీపర్రు శాఖా గ్రంథాలయంలో జులై 24 వ తేదీ గురువారం గ్రంథాలయ ఉద్యమ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ రీడర్స్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రంథపాలకురాలు పెచ్చేటి జయలక్ష్మి మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ ఉద్యమకారుడు, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రికా సంపాదకుడు, గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను నిర్వహించాడు అని పేర్కొన్నారు. ఈయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి చేసి గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచారు అన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి ప్రతి ఊరులోనూ గ్రంథాలయం ఉండాలని బోటు యాత్రల ద్వారా ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేసిన మహానీయుడు అని గ్రంథపాలకురాలు జయలక్ష్మి ఘన నివాళులు అర్పించారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం



**- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఆర్ఎస్ రత్నాకర్**

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు (నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్) ఆర్ ఎస్ రత్నాకర్ అన్నారు. పిఠాపురం స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాలు నందు ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో రత్నాకర్ మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా రాజకీయ కుట్రతో చేసిన చట్టాలు చెల్లవని, వాటిని వెనక్కి తీసుకునేవరకు నిరంతరంగా పోరాటం కొనసాగుతుందన్నారు. రాజకీయ పార్టీలకు చెంచాగిరి చేసే మాల ప్రజాప్రతినిధులకు, నాయకులకు కొవ్వొత్తి వెలిగించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి చట్టాలు చేసేసారు కదా ఇంకేముంది అయిపోయింది కదా అనుకుంటున్నారని, చంద్రబాబు, రేవంత్ రెడ్డి చేసిన చట్టాలు ఏమైనా భగవద్గీత? బైబిలా, లేక ఖురాన్ ఆ? మార్చలేకపోవడానికి అని ప్రశ్నించారు. రాజ్యాంగ సవరణ చేసే వరకు, చేసిన చట్టాలు వెనక్కు తీసుకునేంతవరకు ఈ నిరంతర పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయమంటే, కులాలకు సంబంధించిన జనాభా లెక్కలు లేకుండా చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా వర్గీకరణ చేస్తారని, మాల సామాజిక వర్గాన్ని పూర్తిగా టార్గెట్ చేసినటువంటి చంద్రబాబుకి రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన స్టాండ్ ని ఈనాటికీ బయటికి చెప్పకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణ మోడీ, చంద్రబాబు కుట్ర అని, దళితుల ఐక్యతను దెబ్బతీసి రాజ్యాధికారం వైపు కనీసం పర్మినెంట్ గా కన్నెత్తి చూడకుండా చేసే రాజకీయ కుట్ర అని, దీనికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు, దేశంలో ఎంతో కొంత అభివృద్ధి చెందిన ఎస్సీ లిస్టులోని ప్రతి ఎస్సీ కులాన్ని తొక్కేసే పెద్ద కుట్ర అని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, బల్ల సత్యనారాయణ, సలాది బాబులు, ఏమని సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీరో టు టెస్ట్ హీరో అనే అంశంపై మూడు రోజులు వర్క్ షాప్



గండేపల్లి, మేజర్ న్యూస్ : ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో జీరో టు టెస్ట్ హీరో అనే అంశం పై మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహణ గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం వారి ఆధ్వర్యంలో 24-7-2025 నుండి 26-7-2025 వరకు జీరో టు టెస్ట హీరో అను అంశము పై విద్యార్థినీ, విద్యార్థులకు మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించామని, దానిలో భాగంగా మాన్యువల్ టెస్టింగ్ యొక్క కీలక అంశాలపై అవగాహన కల్పించారని కళాశాల చైర్మన్ డా. పరుచూరి కృష్ణారావు తెలియచేసారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.నరేష్ మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఆత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమను తాము మెరుగు పరచుకోవాలని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధికారిణి కె. లక్ష్మి వివేక మాట్లాడుతూ, ఇటువంటి వర్క్ షాప్ నిర్వహించుకోవడానికి తమకు అవకాశం కలిపించిన ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం.వి.హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరెక్టర్-అకడమిక్స్ డా॥కె.సత్యనారాయణ,ప్రిన్సిపాల్ డా.జి.నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కామల శాఖాగ్రంథాలయంలో ఘనంగా అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుక



పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల శ్రీ ఇనపకోళ్ల రాఘవరావు మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో జూలై 24 వ తేదీ గురువారం గ్రంథాలయ ఉద్యమ పితామహులు పద్మశ్రీ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కడియాల సాయిరామారావు, అయ్యంకీ అవార్డు గ్రహీత ముక్కామల గ్రంథాలయ విశ్రాంత అధికారి సలాది వీర వెంకట సూర్యనారాయణలు శ్రీ అయ్యంకిగారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి విజయ సాయి , వంకిన రామారావు, చదువరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సాయి రామారావు మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం అయ్యంకి ఎంతో కృషి చేశారని ప్రతి ఒక్కరు ఆయనని స్ఫూర్తిగా తీసుకోవాలని సభికులను కోరారు. ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## బిసి వెల్ఫేర్ గరల్స్ హాస్టల్ ప్రతిపాదిత బిల్డింగ్ పరిశీలన



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి గురువారం పెద్దా పురంలోని ఎం.ఆర్. కాలేజి హాస్టల్ ప్రాంగణంలో ప్రతిపాదిత బిసి వెల్ఫేర్ గరల్స్ హాస్టల్ ప్రాంగణాన్ని ఆమె పరిశీలించారు. వీరివెంట మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఎంపిడిఓ డి.శ్రీలలిత, ఎంఆర్ కాలేజ్ కరస్పాండెంట్ రమేష్, ఎబిసి డబ్ల్యూఓ ఆకుల సూరిబాబు, తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టంపై సహకార శాఖ ఉద్యోగులకి అవగాహన కార్యక్రమం

- ఎమ్.వెంకట రమణ




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సహకార సంస్థలు ప్రజలకు అత్యంత దగ్గరగా పనిచేసే శక్తివంతమైన సంస్థలని, సమాచారం హక్కు చట్టం (2005) అమలులో సహకార శాఖ ఉద్యోగులు కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తూర్పు గోదావరి జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ తెలిపారు. బుధవారం ఆర్యాపురం అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ సమావేశ మందిరంలో జిల్లా సహకారశాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సహకార అధికారి ఎమ్. వెంకటరమణ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం 2005కి చెందిన దరఖాస్తుల స్వీకరణ (సెక్షన్ 6) లోబడి ఉంటుందన్నారు. సమయానికి సమాధానం ఇవ్వాల్సిన గడువు(సెక్షన్7),అప్పీల్ ప్రక్రియ (సెక్షన్ 19) తదితర అంశాలపై ప్రజా సమాచార అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారాన్ని ఆలస్యం చేయడం, ఇవ్వకపోవడం వంటి సందర్భాల్లో జరిమానా విధించే అవకాశం ఉండడంతో పాటు, సెక్షన్ 20 కింద క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని వివరించారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎం. జగన్నాథరెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టాన్ని సమగ్రంగా అర్థం చేసుకొని ప్రజలకు పారదర్శకంగా, సమయాను కూలంగా సమాచారం అందించేందుకు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలన్నారు. విభాగ సహకార అధికారి ఎం. కనకదుర్గారెడ్డి మాట్లాడుతూ, సెక్షన్ 8 ప్రకారం దేశ భద్రత, వ్యూహాత్మక సంబంధాలు, వ్యాపార రహస్యాలు, వ్యక్తిగత గోప్యతపై సంబంధించిన సమాచారం పౌరులకు ఇవ్వకూడ దన్నారు. ఈ చట్టంలో మినహాయింపులు ఉన్నాయని వివరించారు.

రామదాస్ సహకార శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సెక్షన్ 20 ప్రకారం సమాచారం ఆలస్యమైతే ప్రతి రోజు రూ.250 చొప్పున, గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చని తెలిపారు. అలాగే, విభాగం 24 ప్రకారం ఇంటెలిజెన్స్ బ్యూరో , డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ వంటి సంస్థలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావని తెలిపారు. అయితే అవినీతి లేదా మానవ హక్కుల ఉల్లంఘనల వంటి అంశాలపై సమాచారం కోరితే ఇవ్వాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి సహకార సంస్థల్లో పనిచేస్తున్న ప్రజా సమాచార అధికారులు, అప్పీల్ అధికారులు, ఇతర సహాయ సిబ్బంది. పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి ప్రత్యేక అలంకరణ



పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆషాఢమాస జాతర మహోత్సవాలు పురస్కరించుకుని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం పెద్దాపురం పట్టణంలోని లారీ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని గులాబి, చామంతి, లిల్లిలతో గజమాలను అలంకరించారు.

అలాగే జల్లూరి ఈశ్వర్ గులాబి గజమాలను, గంధం మణికంఠ, పలువురు గజమాలలతో అమ్మవారిని అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ,ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ,శివ తదితరులు ఉన్నారు.

# మృతదేహం తరలించేందుకు సహకరించరా?





- ఆసుపత్రి వద్ద మృతుడి కుమార్తెలు ఆందోళన

రంపచోడవరం,మేజర్న్యూస్ : ఆకస్మికంగా తండ్రి మరణిస్తే ఆ మృతదేహాన్ని ఆసుపత్రి నుండి స్వగ్రామం తరలించడానికి ఆసుపత్రి వైద్యులు సహకరించకపోవడంతో మృతిడి కుమార్తెలు ఆసుపత్రి వద్ద గురువారం ఆందోళన చేశారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద గురువారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన పలువురిని ఆవేదనకు గురి చేసింది. వై.రామవరం మండలం ఎర్రంరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సుందం రాంబాబు అనే వ్యక్తి బుధవారం రాత్రి అస్వస్థత కు గురికావడంతో కుటుంబ సభ్యులు రంపచోడవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షలు నిర్వహించేసరికి అప్పటికే రాంబాబు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామం ఎర్రం రెడ్డిపాలెం తరలించడానికి అంబులెన్స్ కావాలని అడిగారు. అయితే మృతదేహం తరలించడానికి రాత్రి సమయంలో వాహనం ఏర్పాటు చేయడం కుదరదని, పైగా చనిపోయిన రాంబాబు మృతదే హానికి పోస్టు మార్టం నిర్వహించాల్సి ఉందని ఆసుపత్రి వైద్యులు చెప్పడంతో చేసేది లేక రాత్ర ంతా వారు ఆసుపత్రి వద్ద పడి కాపులు కాసారు. కాగా గురువారం సాయంత్రం వరకు మృతదేహం మార్చురీ నుండి ఇవ్వకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన మృతుడి కుమార్తెలు శాంతి, దుర్గా భవానీ, బాపనమ్మ ఆసుపత్రి వద్ద నిరసనకు దిగారు. అకస్మికంగా తమ తండ్రి మృతి చెందిన బాధలో ఉండగా ఆసుపత్రి వైద్యులు పోస్టుమార్టం పేరుతో సమయాన్ని గడపడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుటుంబ సభ్యుల నుండి ఎటువంటి ఇబ్బంది లేకుండా సంతకాలు చేసి మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువెళ్లడానికి సహకరించమని వేడుకున్నా వారు అంగీకరించక పోవడంతో ఈ విషయాన్ని గిరిజన నాయకుడు మద్దేటి అంజిరెడ్డి మీడియా దృష్టికి తీసుకువచ్చారు. గిరిజనుల వైద్య సేవలు కోసం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం కనీసం మృతదేహాలను గ్రామాలను తరలించడానికి వాహనం ఏర్పాటు చేయలేకపోవడం బాధాకరమని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళబొజ్జి రెడ్డి గ్రామంలో అందుబాటులో లేకపోయినా ఫోన్లో స్పందించి ఆసుపత్రి సూపరింటెంట్తో మాట్లాడడం జరిగింది. బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్నకుమారి ఏరియా ఆస్పత్రి వద్ద సహాయం నిమిత్తం అందుబాటులో ఉన్నారని తెలియ చేయడం జరిగింది. స్వప్న కుమారి దగ్గర ఉండి, పోస్టుమార్టం అనంతరం అంబులెన్స్లో మృతదేహాన్ని వారి స్వగ్రామం ఎర్రంరెడ్డిపాలెం పంపించారు.

## ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కమిషనర్ ఎంఅంజయ్య



నరసాపురం,మేజర్న్యూస్:పట్టణంలో ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే సదరు స్థలాలలో పురపాలక సంఘము బోర్డులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య సిబ్బం దిని ఆదేశించారు. గురువారం తమ రోజు వారీ పర్యటనలో భాగంగా పలు వార్డు లలో పర్య టించి పారిశుధ్యంఅభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ నివాసాల మధ్యలో ఖాళీ స్థలల అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలతో ఉండకూడదు అన్నారు. పట్టణంలో ఖాళీ స్తలాల యజమానులు తమ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే సదరు స్థలాలలో పురపాలక సంఘము బోర్డులు ఏర్పాటు చేయాలని కమీషనర్ సిబ్బంది ని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ సిసి రోడ్డు దుస్థితి చూడతరమా!

బురద ,దుర్గంధం, దోమలు స్వైరవిహారం

ముదినేపల్లి,మేజర్న్యూస్ : గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన పలు సిసి రోడ్లు వర్షాలకు బురదమయం కావడం పరిపాటిగా మారింది. సిసి రోడ్డు నిర్మాణం మెరకలోపంతో నేడు ఈ దుస్థితి నెలకొంది. ముదినేపల్లి అంబేద్కర్ నగర్లో, కాలనీలో పలు రోడ్లు ఇదేవిధంగా ఉన్నాయి. వీధుల్లో కచ్చా డ్రెయిన్ ల సౌకర్యం లేకపోవడం , ఇండ్లలో వాడే నీరు రహదారి పైకి రావడం , వర్షం నీరు కలసి దుర్గంధం వ్యాపించింది. దోమలు స్వైరవిహారం చేస్తుండడంతో కంటికి కునుకు లేకుండా ఉందని స్థానికులు వాపోతున్నారు. స్థానిక గ్రామపంచాయతీ అధికారులు ఈ పరిస్థితులు చూడక పరిష్కారానికి నోచుకోవడం లేదని తక్షణం చర్యలు చేపట్టాలనిఅంబేద్కర్నగర్, కాలనీవాసులు కోరుతున్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయమన్నందుకే అక్రమ కేసులా?

నిరసన తెలిపిన వైసీపీ నేతలు



యలమంచిలి, మేజర్న్యూస్: ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగినందుకే తమ నేతలపై అక్రమ కేసులను అన్యాయంగా పెడుతున్నారని వైసీపీ పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) అన్నారు. స్థానిక యలమంచిలి సెంటర్లోమండలాధ్యక్షులు ఉచ్చుల బాబు నేతృత్వంలో బుధవారం సాయంత్రం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమం అన్యాయం అన్నారు. వైసిపి సీనియర్ నాయకులు చిలువూరు కుమార దత్తాత్రేయ వర్మ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది అన్నందుకే అక్రమ అరెస్టులకు పాల్పడు తున్నారు. పెద్దపెట్టున నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. తొలిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసుకొండ ధనలక్ష్మి రవికుమార్,చల్లా విశ్వేశ్వర రావు, గుడాల సురేష్, మల్లుల కొండ, వీరా ఉమాశంకర్, తోట సుబ్బారావు మోక నరసింహారావు, పులి వెంకటసుబ్రహ్మణ్యం మల్లుల బుజ్జి, గాడి దుర్గాప్రసాద్ గుబ్బల వాసు, గుబ్బల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలి



**– జెడి విజయ కుమార్**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వివిఏ, విహెచ్‌ఏల ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం గురువారం వ్యవసాయ శాఖ కార్యాలయం ప్రక్కన వెలుగు సమావేశపు హాలు నందు ఎడిఎ ఎన్.దైవకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాకినాడ జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు కలిగే లాభాలను వివిఏ, విహెచ్‌ఏలకు వివరించారు. ప్రకృతి సిద్ధమైన పశువుల ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, పిఎండిఎస్ వంటి వాటిని వాడడం ద్వారా మనం తినే ఆహార పదార్ధాలలో కాలుష్యాన్ని అరికట్టవచ్చని ఆయన తెలిపారు. అలాగే పండిస్తున్న పంటలలో అనారోగ్య కారణాలైన రసాయన ఎరువులు, పురుగుమందుల వలన, విషపదార్ధాల ప్రభావం వలన మానవాళి అరోగ్యం దెబ్బతింటుందని, దీనిపై గ్రామస్ధాయిలో రైతులకు ప్రతీ వివిఏ అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోను ప్రకృతి వ్యవసాయం జరిగేటట్లుగా చర్యలు తీసుకోవాలని, ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. రాబోయే రెండు రోజులు ప్రతీ ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంలో మెళకువలను అవగాహన చేసుకుని గ్రామ రైతులకు ఎపిసిఎన్‌ఎఫ్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఎపి సిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎలియాజర్ మాట్లాడుతూ 365 రోజులు భూమిపై పచ్చని మొక్కలతో అచ్ఛాదన ఉండే విధంగా ప్రతీరైతు అవగాహన పెంచుకోవాలని, నేలను ఎక్కువసార్లు దుక్కి చేయడం వలన భూమి పై పొరలో ఉండే మిత్రపురుగులు, సూక్ష్మజీవులు నశిస్తాయన్నారు. దేశీయ విత్తనాలు వాడడం ద్వారా పంటలు ప్రకృతి వైపరిత్యం తట్టుకుంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు కె.సంజయ్ కుమార్, నాళం సుధ, ఏఈఓలు ఎన్.వి.వి.ప్రసాద్, స్రవంతి, సురేష్, ఎన్ఎఫ్ఏ నాయుడు, మాస్టర్ ట్రైనర్ రామరాజు, సిఆర్‌పి శేషు, పెద్దాపురం, కిర్లంపూడి మండలాల వ్యవసాయ ఉద్యాన శాఖ సహాయకులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంకు మొగ్గు చూపండి

**– హార్టికల్చర్ అధికారి దేవానందం**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ లోని గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని హార్టికల్చర్ అధికారి దేవానందం అన్నారు. బుధవారం రంపచోడవరంప్రాజెక్టు అధికారి వారి ఆదేశాల మేరకు గిరిజన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన జీడి మామిడి, గోల్డెన్ సీతాఫలం మొక్కలను 300 ఎకరాలు కు పంపిణీ చేసి కిమ్మల గడ్డ సూరంపాలెం వయ్యాడ సింగంపల్లి శరభవరం వనకరాయ, దాక రాయి నెల్లిమట్ల, కింద్ర గ్రామాలలో రైతుల పొలాల విజిట్ చేసి హార్టికల్చర్ అధికారి దేవానందం రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం కింద్ర కాలనీ గ్రామంలోని ఎత్తిపోతల పథకమును సందర్శించి అక్కడ మోటార్ల పనితీరును తెలుసుకోవడం జరిగింది. అలానే జైన్ కంపెనీ ఆధ్వర్యంలో సాగు చేస్తున్న జగన్ ఫారం పండ్లను పరిశీలన చేశారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్న గంప నాగరాజు పొలములో సాగులో ఉన్న40 రకముల పండ్ల మొక్కలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాల గూర్చి వివరించడం జరిగింది. రైతు గంప నాగరాజును ఆదర్శంగా తీసుకొని ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి, అగ్రికల్చర్ సిబ్బంది అప్పలస్వామి, శోభన్ బాబు, రామరాజు,గిరిజన రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళ అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన



**– కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మహిళ అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వాకాడ గ్రామంలో కటకంశెట్టి బాబీ పర్యటించారు. వాకాడ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చోడిశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కటకంశెట్టి బాబి ముఖ్య అతిధిగా పాల్గొని ఇంటింటికి పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వాకాడ గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కటకంశెట్టి బాబీ మాట్లాడుతూ మహిళా అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగించడం జరుగుతుందని, అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో అనేక సంస్కరణలు చేపట్టడం జరిగిందని తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ఇంటిలో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా పిల్లల తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరిగిందని, అదేవిధంగా మహిళల సాధికారతకు పలు పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మరి ముఖ్యంగా ఆగస్టు నెల నుండి మహిళలకు జిల్లాలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వావలంబన దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరప మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, ఏటుకూరి నాగమణి, కముజు నెహ్రూ, కాకరపల్లి చలపతి, గుడాల లోవరాజు,కంచిమర్తి లావణ్య, పోదరపు ఉమా, అప్పలరాజు, మార్కండేయులు, చెల్లుబోయిన సూరి ప్రకాష్ రావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**– దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు పాలు పంపిణీ**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించుకోవడం జరిగింది. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్ల ఏర్పాటు, క్యూలైన్‌లో భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, చిన్న పిల్లలకు వేడి పాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## గ్రంధాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య జయంతి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో గురువారం గ్రంధాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య జయంతి కార్యక్రమం గ్రంధాలయ అధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంధాలయాధికారి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గ్రంధాలయ వ్యవస్థ ఉన్నంత కాలం గుర్తుండే పేరు గ్రంధాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అని స్వాతంత్ర్య ఉద్యమంతో సమానంగా గ్రంధాలయ ఉద్యమం నడిపి,గ్రందాలయాల ప్రాధాన్యతను, పుస్తకాల విలువలను మానవాళికి చాటిచెప్పిన మహనీయుడు అయ్యంకి వెంకటరమణయ్య అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సింగం బుల్లియ్య,పాఠకులు డి.అరవింద్,కె.దుర్గాప్రసాద్, ఎస్.వీర చిరంజీవి, టి.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థినిలకు చట్టంపై అవగాహన

**– పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించినట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పిఠాపురం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వి.మణికుమార్ మరియు వారి సిబ్బందితో కలిసి యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, పోక్సో యాక్ట్ మరియు యాంటీ ర్యాగింగ్ మొదలగు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడమైనదన్నారు.. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొనుటకు ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలను తెలియజేయడం జరిగిందని, అదేవిధంగా వారు ఎటువంటి ర్యాగింగ్ మరియు సెక్సువల్ అసాల్ట్ వంటి చర్యలకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థినిలందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు.